మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 16.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 131 ‖ వెల (Price) రూ.6.50

చతుర్దశి

బుధవారం, సూర్యోదయం: 6-09, సూర్యాస్తమయం: 5-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి రాత్రి 8-41 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 7-17 వరకు. వర్జ్యం: ఉదయం 6-37 నుంచి ఉదయం 8-01 వరకు. రాహుకాలం: పగలు 12-01 నుంచి పగలు 1-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-38 నుంచి పగలు 12-24 వరకు. అమృతకాలం: పగలు 3-03 నుంచి సాయంత్రం 4-28 వరకు. కోజాగరి వ్రతం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


మధుమేహానికి రీసెట్ థెరపీ



ఇన్సులిన్ ఇంజెక్షన్లకు ఇక చెల్లు

సరికొత్త చికిత్సా విధానాన్ని కనుగొన్న ఆమ్‌స్టర్‌డామ్ వర్సిటీ › 8

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



## గుమ్మడికాయ వాడకముందే గూడు శిథిలమైంది

**గృహప్రవేశం చేసిన ఆరు రోజులకే హైడ్రా కూల్చివేత**

**నేటికీ ఇంటి శిథిలాల వద్దే తచ్చాడుతున్న బాధితుడు**

దర్వాజకు కట్టిన మామిడాకుల తోరణం ఎండనేలేదు. గుమ్మానికి కట్టిన గుమ్మడికాయ పండనే లేదు.. కానీ గూడు చెదిరి, గుండె ముక్కలైంది. కలల సౌధం కండ్లముందే శిథిలమైంది. జీవితాంతం కష్టపడి ఇల్లు కట్టుకుంటే.. వారం రోజులకే నిర్దాక్షిణ్యంగా హైడ్రా బుల్డోజర్లు కూల్చివేశాయి. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడకు చెందిన సత్యనారాయణ కుటుంబం ఆ షాక్ నుంచి నేటికీ తేరుకోలేకపోతున్నది. అన్ని పత్రాలు, అనుమతులతో ఇల్లు కట్టుకుని, సెప్టెంబర్ 16న గృహప్రవేశం చేశానని, 22న అధికారులు వచ్చి కూలగొట్టారని విలపిస్తున్నాడు బాధితుడు. › 3





## గచ్చిబౌలిలో గ్యాంగ్ రేప్?!

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై అర్ధరాత్రి లైంగికదాడి

స్నేహితుడితో కలిసి ఆటో డ్రైవర్ అఘాయిత్యం

పోలీసుల అదుపులో నిందితుడు?

హఠాత్పరిణామంతో ఉలిక్కిపడ్డ ఐటీ కారిడార్

నిఘాలోపమే కారణమంటూ విమర్శలు

'మై ఆటో ఈజ్ సేఫ్' ఏమైందంటూ ఆగ్రహం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 15: సైబరాబాద్ ఐటీ కారిడార్ మంగళవారం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అత్యంత సేఫ్‌జోన్‌గా భావించే గచ్చిబౌలిలో సోమవారం అర్ధరాత్రి ఓ యువతిపై ఆటో డ్రైవర్, తన స్నేహితుడితో కలిసి లైంగికదాడి చేయడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటన పోలీస్ శాఖ పనితీరుపై మరోసారి విమర్శలకు తావిచ్చింది. చెన్నై నగరానికి చెందిన ఓ యువతి(32) సోమవారం అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో నగర శివారులోని బీహెచ్‌ఈఎల్ వద్ద బస్సు దిగింది. అనంతరం అక్కడి నుంచి నానక్‌రాంగూడకు వెళ్లేందుకు ఓ ఆటో మాట్లాడుకుంది. సదరు ఆటో డ్రైవర్ గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్ వరకు విడిచిపెడతానని ఒప్పందం చేసుకున్నాడు. అక్కడి నుంచి నానక్‌రాంగూడకు చాలా ఆటోలు అందుబాటులో ఉంటాయని చెప్పడంతో ఆమె ఆటో ఎక్కింది. మార్గమధ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలో మసీదు బండ కమాన్ దాటగానే జీహెచ్‌ఎంసీ అడ్డె క్యాంటీన్ పక్కకు ఆటోను డ్రైవర్ మళ్లించాడు. ఆ రూట్‌లో › 2వ పేజీలో

**ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి**

హై సెక్యూరిటీ ప్రాంతంలో లైంగికదాడా?

శాంతిభద్రతలపై సీఎం ఒక్కరోజూ సమీక్షించలేదు

హరీశ్‌రావు విమర్శ › 2

# కిలోమీటర్ దాకా కూలగొడ్తరా?

## మూసీ ఎఫ్‌టీఎల్, బఫర్ దాటి భూసేకరణకు సర్కార్ స్కెచ్

**రెండువైపులా కిలోమీటర్ చొప్పున గ్రోత్ సెంటర్‌గా అభివృద్ధి**

ప్రజాసంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రజెంటేషన్‌లో తేటతెల్లం

For 110 sq km around musi (1km either side)i to make it a growth center of International standards.

*అటూ ఇటూ కిలోమీటరు చొప్పున మొత్తం మూసీ పొడవునా 110 కిలోమీటర్లు గ్రోత్‌సెంటర్‌గా అభివృద్ధి చేస్తామంటూ ప్రజాసంఘాలకు ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ప్రభుత్వం పేర్కొన్న భాగం*

- **ఆర్‌బీ-ఎక్స్ మార్కు మొదలు టెండర్ల దాకా అంతా రహస్యం**
- **ఈవోఐ టెండర్లు జూలై 10 లోగా పూర్తిచేయాలని తొలుత ప్లాన్**
- **మెయిన్‌హార్ట్ కోసం మూడు నెలలు కాలయాపన చేసిన సర్కార్**
- **లక్షా 50వేల కోట్లతో ప్రాజెక్టు!.. పరోక్షంగా తేల్చిచెప్పిన ప్రభుత్వం**
- **సుమారు 1.25లక్షల కోట్లు రుణాల ద్వారానే సేకరిస్తామని వెల్లడి**
- **42వేల కోట్ల చొప్పున వరల్డ్‌బ్యాంక్, ఏఐఐబీ, ఎన్‌డీబీ నుంచి రుణాలు**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ): అదో జీవనది. దానికి ఇరువైపులా ఎక్స్‌ప్రెస్‌వేలు, వాక్‌వేలు, సైకిల్ ట్రాక్‌లు, పార్కులు, ప్లాజాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, గ్లోబల్ ఆర్కిటెక్చరల్ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టిన అంతర్జాతీయ స్థాయి ఐకానిక్ నిర్మాణాలు... వీటన్నింటినీ చూసేందుకు రెండు కండ్లూ చాలవు! ఇవన్నీ చదువుతుంటే 'అమరావతి' తరహా గ్రాఫిక్స్ గుర్తొస్తున్నాయా? కానీ ఇవి అమరావతి నిర్మాణాలు కాదు. లక్షన్నర కోట్ల మూసీ సుందరీకరణ అంటే ఇదేనంటూ కాంగ్రెస్ పార్టీ-ప్రభుత్వ పెద్దలు అరచేతిలో చూపుతున్న అపురూప దృశ్యాలు. ఇంతవరకు బాగానే ఉందిగానీ ఇన్ని నిర్మాణాలు చేపట్టాలంటే చాలా విస్తీర్ణం కావాలి కదా అనేగా మీ అనుమానం! అందులో సందేహం › 2వ పేజీలో

## కూల్చుడు కుదరదు

- **హైడ్రా ఇష్టానుసారం చర్యలు తీసుకునే వీల్లేదు**
- **నిబంధనలకు అనుగుణంగానే చర్యలుండాలి**
- **ప్రభుత్వానికి తేల్చిచెప్పిన హైకోర్టు ధర్మాసనం**
- **చట్టవ్యతిరేకంగా కూల్చేస్తే పరిహారం కోరవచ్చు**
- **పరువునష్టం, ఆస్తినష్టం కేసులూ వేసుకోవచ్చు**
- **పిటిషనర్లకు హైకోర్టు న్యాయమూర్తి సూచన**



హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ): హైడ్రాపై నిన్ననే స్టేటస్ కో ఆర్డర్స్ (యథాతథస్థితి ఉత్తర్వులు) జారీచేశామని, ఈ నేపథ్యంలో హైడ్రా కూల్చివేత చర్యలు తీసుకోబోదని హైకోర్టు స్పష్టం చేసింది. హైడ్రా ఏర్పాటు జీవోను సవాల్ చేసిన పిటిషన్లను మంగళవారం విచారించిన సమయంలో ఈ విషయాన్ని గుర్తు చేస్తూ స్టేటస్‌కో ఆర్డర్స్ అమలు చేయాల్సిందేనని మరోసారి తేల్చి చెప్పింది. హైడ్రా తీసుకునే చర్యలన్నీ చట్ట నిబంధనలకు లోబడి ఉండాల్సిందేనని ఆదేశించింది. ప్రైవేట్ పట్టా భూముల్లోకి హైడ్రా చొరబడి చట్ట వ్యతిరేకంగా అక్కడి నిర్మాణాలను కూల్చితే బాధితులు దావా వేసుకుని నష్టపరిహారం కోరే హక్కు ఉందని పేర్కొంది. ప్రైవేట్ పట్టా భూముల్లోని నిర్మాణాలకు నోటీసులు ఇవ్వకుండా చట్ట వ్యతిరేకంగా హైడ్రా కూల్చివేస్తున్నదని న్యాయవాదులు చెప్పడంతో స్పందించిన న్యాయస్థానం అటువంటి ఘటనలకు పాల్పడినప్పుడు హైడ్రాపై పరువు నష్టం, ఆస్తి నష్టం కేసులు దాఖలు చేసుకునే హక్కు › 3వ పేజీలో

## మహారాష్ట్ర ఎన్నికలు నవంబర్ 20న

13, 20 తేదీల్లో జార్ఖండ్ అసెంబ్లీకి..

నవంబర్ 23న రెండు రాష్ట్రాల ఫలితాలు

షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం › 8

## టీచర్ల కౌన్సెలింగ్‌లో గందరగోళం

ఉదయం వాయిదా ప్రకటన.. మధ్యాహ్నం కొనసాగింపు

ఆందోళనలో డీఎస్సీ అభ్యర్థులు

మిగిలిన వారికి నేడు పోస్టింగ్స్

అక్రమాలు జరిగాయంటూ ఆదిలాబాద్‌లో నిరసన

డీఈవో ఆఫీసు ముందు ధర్నా

ఆసిఫాబాద్ జిల్లాలో చీకట్లోనే కౌన్సెలింగ్ › 5



## తాళాలకు తలవంచిన సర్కార్

సాయంత్రం కల్లా గురుకుల ప్రైవేట్ భవనాలకు 2 నెలల అద్దె చెల్లింపు

10 నెలలుగా కిరాయి కట్టడం లేదని 500 భవనాలకు యజమానుల తాళం

బయటే నిరీక్షించిన టీచర్లు, విద్యార్థులు

సర్కారు తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

పలుచోట్ల యజమానులపై కేసు నమోదు

*వరంగల్ ఉర్సు గుట్ట ఎంజేపీబీసీడబ్ల్యూ గురుకులానికి తాళం వేయడంతో బయట వేచి ఉన్న ఉపాధ్యాయులు, సిబ్బంది*

› 5




## సర్కారు బాకీ.. కాలేజీలు బంద్

ఈ విద్యాసంవత్సరం బకాయిలే 2,500 కోట్లు

టోకెన్లిచ్చి పదినెలలైనా పైసా విదిల్చని ప్రభుత్వం

ఆర్థిక ఇబ్బందుల్లో కాలేజీల యాజమాన్యాలు

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ చెల్లించాలి

రాష్ట్రవ్యాప్తంగా రెండోరోజూ కొనసాగిన బంద్

శాంతియుత ర్యాలీలు.. అంబేద్కర్ విగ్రహాలకు వినతి

కళాశాలల మూతతో విద్యార్థుల్లో ఆందోళన

*సర్కారు ఫీజు బకాయిలపై హైదరాబాద్ నారాయణగూడ జాహ్నవి కాలేజీ ముందు నిరసన తెలుపుతున్న అధ్యాపకులు*

› 5

# హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉంది!

## ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట

***దామగుండం రాడార్ సెంటర్ శంకుస్థాపనలో వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో సెటైర్లు***

*హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ): 'మన నగరానికి, మన రాష్ట్రానికి మూడు వైపులా సముద్రం ఉన్నది. బంగాళాఖాతం, అరేబియా మహా సముద్రం, హిందూ మహా సముద్రం'.. ఈ వ్యాఖ్యలు చేసింది ఎవరో కాదు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. హైదరాబాద్‌లోనే కాదు, తెలంగాణ రాష్ట్రానికే తీరప్రాంతం లేదని స్కూల్‌కు వెళ్లే పిల్లలను అడిగినా చెప్తారు. కానీ రేవంత్‌రెడ్డి మాత్రం ఏకంగా హైదరాబాద్ చుట్టూ మూడు సముద్రాలను తీసుకొచ్చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పూడూర్ మండలంలో నేవీ రాడార్ స్టేషన్ ప్రాజెక్టు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ, తెలంగాణ* › 7వ పేజీలో



## కాంగ్రెస్-బీజేపీ అలయ్ బలయ్

**కేంద్ర మంత్రికి స్వయంగా సీఎం స్వాగతం**

**అంత ప్రాధాన్యతపై రాజకీయ వర్గాల్లో చర్చ**

**ఇరు పార్టీల దోస్తీకి నిదర్శనమని వ్యాఖ్యలు**

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ): ఏదైనా రాష్ట్ర పర్యటనకు రాష్ట్రపతి లేదా ప్రధానమంత్రి వస్తే ముఖ్యమంత్రి ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఆహ్వానిస్తుంటారు. కొన్నిసార్లు మంత్రులు మాత్రమే స్వాగతం పలుకుతుంటారు. కేంద్రమంత్రులు వస్తే రాష్ట్ర మంత్రులు లేదా అధికారులు వెళ్లి ఆహ్వానిస్తారు. కానీ మంగళవారం రాష్ట్రానికి వచ్చిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించేందుకు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి పనులన్నీ పక్కనపెట్టి మరీ బేగంపేట విమానాశ్రయానికి వెళ్లారు. అక్కడి నుంచి వికారాబాద్‌లో నేవీ రాడార్ స్టేషన్ పనులను › 6వ పేజీలో

## సొంత రాష్ట్రాలకు వెళ్లాల్సిందే

ఏడుగురు ఐఏఎస్‌లకు ఎదురుదెబ్బ

కేంద్రం ఉత్తర్వులపై స్టేకు క్యాట్ నిరాకరణ

హైకోర్టును ఆశ్రయించే యోచనలో ఐఏఎస్‌లు

రిలీవ్ చేసేందుకు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర విభజన సమయంలో అధికారుల కేటాయింపుపై గతంలో జారీ అయిన ఉత్తర్వులను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఈనెల 9న జారీచేసిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకొనేందుకు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్) నిరాకరించింది. ఏపీ, తెలంగాణకు చెందిన ఏడుగురు ఐఏఎస్ అధికారులకు మంగళవారం క్యాట్‌లో చుక్కెదురైంది. కేంద్ర ఉత్తర్వుల ప్రకారం కేటాయించిన స్థానాల్లో ఈ నెల 16లోగా విధుల్లో చేరాలని మంగళవారం తేల్చి చెప్పింది. కేంద్రం ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఆదేశాలు జారీ చేయాలన్న



ఐఏఎస్ అధికారుల అభ్యర్థనను తోసిపుచ్చింది. విచారణను నవంబర్ ఐదుకు వాయిదా వేసింది. అప్పటిలోగా కేంద్ర ప్రభుత్వం ఏకసభ్య కమిటీ నివేదికను అందజేయాలని ఆదేశించింది. పిటిషనర్ల నివాసం, పరస్పర బదిలీలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ వంటి అంశాల వారీగా కౌంటరు దాఖలు చేయాలని నోటీసులు ఇచ్చింది. ప్రజాహితాన్ని పరిగణనలోకి తీసుకొని కేటాయించిన రాష్ట్రాల్లో పనిచేయాలని హితవు పలికింది. ఆయా అధికారుల సేవల అవసరాలను పరిశీలించిన తరువాతే తాము ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్టు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధుల్లో చేరినప్పటికీ ఆ చేరిక తాము వెలువరించే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం › 6వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 68 | 126 | 215 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 148 | 244 |

Conditions Apply

Issued in the interest of consumers

PLASTO Bathroom Taps

Call: 9175671832, 9175163403

Service Within 48 HOURS

10 YEARS Warranty


## ఢిల్లీకి రేవంత్ 25వ సారి

రేపు సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరు

పార్టీ పెద్దలతో మంత్రివర్గ విస్తరణపై చర్చ › 6

10 నెలల్లో 50 రోజులు ఢిల్లీలోనే సీఎం

## అప్పు మరో వెయ్యి కోట్లు

ఆర్బీఐ నుంచి తాజా రుణం

74,495 కోట్లకు చేరిన రేవంత్ సర్కారు అప్పు › 7

## ఈఎంఐలు కట్టలేం

**అప్పుల వ్యవధి పెంచండి: మంత్రి ఉత్తమ్**

రాష్ట్ర ఖజానాపై భారం తగ్గించుకుందాం.. గడువుతో దీర్ఘకాలిక రుణాలు తీసుకోండి

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తిపై దృష్టిపెట్టండి.. నీటిపారుదల అధికారులకు మంత్రి సూచన

ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులతో ఉత్తమ్‌కుమార్ భేటీ › 7

## రేవంత్ కోర్టుకు రాకుంటే నిరాహారదీక్ష చేస్తా

ఓటుకు నోటు కేసులో ఆయనే ఏ-1

ఆరేండ్లుగా కోర్టులచుట్టూ తిరుగుతున్న

అన్ని ప్రూఫ్‌లతో అందరికీ శిక్ష వేయిస్తా

ఏ-4 జెరూసలేం మత్తయ్య హెచ్చరిక



› 7